# ఇస్లామీయ క్విజ్ – ఆరవ స్థాయి

﴿المسابقة الإسلامية -- المستوى السادسة﴾

[ తెలుగు – Telugu – تلغو ]

-

**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**రివ్యూ :** షైఖ్ నజీర్ అహ్మద్

2012 - 1433

IslamHouse.com

# ﴿ المسابقة الإسلامية -- المستوى السادسة ﴾

« باللغة تلغو »

-

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نذير أحمد

2012 - 1433

IslamHouse.com

# ఇస్లామీయ క్విజ్ – ఆరవ స్థాయి

**1) మన ఆచరణలను నమోదు చేసే దైవదూతల పేర్లు ఏమిటి ?**

- A) ఇస్రాఫీల్
- B) కిరామన్ కాతిబీన్
- C) మికాయిల్
- D) ఇజ్రాయిల్

**1) "మానవుడు అత్యుత్తమ రూపంలో సృష్టింపబడినాడు" ఈ ఆయతు ఏ సూరహ్ లోనిది ...**

- A.సూరహ్ అత్తకాథుర్
- B.సూరహ్ అత్తీన్
- C.సూరహ్ అల్ అస్ర్
- D. సూరహ్ అల్ మాఊన్

**2) బయ్యినహ్ అంటే అర్థం --**

- A. మహోన్నతమైనది
- B. రాత్రి నక్షత్రం
- C. స్పష్టమైన ఋజువు
- D. బ్రహ్మాండమైన ఘటన

**3) దూర ప్రయాణం నుండి తన ఇంటికి మరలి వస్తున్నపుడు, తన రాక గురించి ముందుగానే భార్యకు తెలియజేయవలెను. ఆ తరువాత ఇంటిలోనికి ప్రవేశించవలెను. దీని గురించి సరైన జవాబు టిక్ చేయండి**

- A. ఒప్పు
- B. తప్పు

---

**4) జాహిలియ్యహ్ అంటే అర్థం ఏమిటి ?**

- A. శాంతి ఒడంబడిక
- B. సభ్యత
- C. అజ్ఞానం
- D. పై వాటిలో ఏదీ సరైన జవాబు లేదు

---

**5) అబూ బకర్ రదియల్లాహు అన్హును ఖురైషీయులు ఎంతో గౌరవించేవారు. అయితే ఇస్లాం వైపు ఆహ్వానిస్తూ, అబూ బకర్ రదియల్లాహు అన్హు ఉపన్యసించి నపుడు, ఖురైషీ పెద్దలు ఎలా స్పందించారు ?**

- A. వారు "అల్లాహ్ అక్బర్ అని తక్బీర్" పలికి స్వీకరించారు
- B. వారు మూకుమ్మడిగా ఆయనపై దాడి చేసారు మరియు ఆయన ముఖం నుండి రక్తం కారసాగింది.
- C. ఆయన మాటలను వినకూడదని అక్కడి నుండి దూరంగా వెళ్ళిపోయారు
- D. ఇస్లాం గురించి మరింతగా తెలుసుకోవటానికి వారు ఆయనను తెలివిగా ప్రశ్నించారు

---

**6) సూరహ్ అల్ అస్ర్ ప్రకారం, మానవులు తప్పకుండా నష్టంలో ఉన్నారు, ..... వారు తప్ప:**

A. ఎవరైతే విశ్వసిస్తారో

B. ఎవరైతే మంచి పనులు చేస్తారో

C. సత్యాన్ని అనుసరించడంలో మరియు సహనంతో నిలకడగా ఉండటంలో పరస్పరం ప్రోత్సహించుకుంటారో

D. పైవన్నీ కలిగి ఉంటారో

---

**7) షరిఅహ్ యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం ఏమిటి ?**

A. సమాజంలో మంచిని స్థాపించడం మరియు చెడును తొలగించడం

B. అనేక మస్జిదులు మరియు పాఠశాలలు స్థాపించడం

C. చెడును తొలగించడం మరియు మస్జిదులు, పాఠశాలలు స్థాపించడం

D. మంచిని స్థాపించడం మరియు చెడును గురించి పట్టించుకోకపోవడం

---

**8) మక్కాలోని ఒక ఉన్నతమైన ఖురైషీ తెగలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ------- సంవత్సరంలో జన్మించారు.**

A. క్రీ.శ. 571

B. క్రీ.శ. 610

C. క్రీ.శ. 630

D. క్రీ.శ. 632

---

**9) జుమా ఖుత్బాలో ఇమాం అనుసరించాల్సిన సరైన పద్ధతి?**

- A. ఖిబ్లా వైపు తిరిగి ఖుత్బా ఇవ్వడం
- B. ప్రజల వైపు తిరిగి ఖుత్బా ఇవ్వడం
- C. తన ఇష్టానుసారం ఖిబ్లా వైపు లేదా ప్రజల వైపు తిరిగి ఖుత్బా ఇవ్వవచ్చు
- D. పైవన్నీ సరైన జవాబులే

---

**10) దీనుల్ ఫిత్రహ్ యొక్క అనువాదం ఏమిటి ?**

- A. శాంతియుత ధర్మం
- B. సహజ ధర్మం
- C. ధార్మిక ప్రకృతి
- D. పై వాటిలో ఏదీ సరైన జవాబు కాదు

---

**11) తన ఆలుబిడ్డల తరువాత ఒక వ్యక్తిపై ఎక్కువ హక్కు కలిగి ఉండేది ఎవరు ?**

- A. స్నేహితులు
- B. గురువులు
- C. దగ్గరి బంధువులు
- D. దూరపు బంధువులు

---

**12) జకాతు యొక్క అత్యధిక మొత్తం --**

- A.10%
- B.8 %
- C.2 1/2%
- D. పైవాటిలో ఏదీ సరైన జవాబు లేదు

---

**13) తప్పనిసరి జుమా నమాజుకు బదులు దొహరు నమాజు చేసే సడలింపు ఎప్పుడు లభిస్తుంది ?**

- A. ఆ ప్రాంతంలో కేవలం 10 మంది కంటే తక్కువ ముస్లింలు ఉన్నపుడు
- B. ఆ ప్రాంతంలో కేవలం మీరు ఒక్కరే ఉన్నపుడు
- C. మస్జిదులోని జుమా నమాజులో పాల్గొనలేనంత అధికంగా పనిలో బిజీగా ఉన్నపుడు
- D. ఆ ప్రాంతంలో ఇమాం లేనపుడు

---

**14) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చే మక్కా ఎప్పుడు జయించబడింది ?**

- A. హిజ్రీ 8వ సంవత్సరం, రమదాన్ నెల 20వ తేదీన
- B. హిజ్రీ 9వ సంవత్సరం, ముహర్రం నెల మొదటి తేదీన
- C. హిజ్రీ 10వ సంవత్సరం, రబ్బీల్ అవ్వల్ నెల 12వ తేదీన
- D. పై వాటిలో ఏదీ సరైన జవాబు లేదు

---

**15) ప్రాణం తీసే దైవదూత పేరు ఏమిటి ?**

- A. జిబ్రయీల్
- B. మీకాయీల్
- C. ఇశ్రాయీల్
- D. ఇస్రాఫీల్

---

**16) ఖుర్ఆన్ లోని మొత్తం అధ్యాయముల సంఖ్య ?**

- A. 99
- B. 102
- C. 110
- D. 114

---

**17) ఖుర్ఆన్ లో ఎంత మంది ప్రవక్తల పేర్లు పేర్కొనబడినాయి ?**

- A. 20
- B. 22
- C. 24
- D. 25

---

**18) ప్రవక్త ఈసా అలైహిస్సలాం (జీసస్) తిరిగి భూమిపై పునరాగమనం చేసినపుడు. తనతో ముగింపు దివ్యసందేశం తీసుకు వస్తారు**

- A. ఒప్పు
- B. తప్పు

---

**19) అబూ బకర్ రదియల్లాహు అన్హు సాధించిన విజయాలన్నీ, క్రిందివాటిలో ఏ కాలంలోనివి ..**

- A. 644 మరియు 656 మధ్య కాలంలోనివి
- B. 632 మరియు 634 మధ్య సంవత్సరాలలోనివి
- C. 634 మరియు 644 మధ్య సంవత్సరాలలోనివి
- D. 644 మరియు 658 మధ్య సంవత్సరాలలోనివి

---

**20) ఇస్లాంపై తిరుగుబాటు చేసిన వారికి గుణపాఠం నేర్పడానికి, అబూ బకర్ రదియల్లాహు అన్హు ఏకకాలంలో ఎన్ని ప్రాంతాలలో సైనిక దండులను పంపారు ?**

- A. 15
- B. 11
- C. 9
- D. 6

---

**21) ఏ హిజ్రీ సంవత్సరంలో అబూ బకర్ రదియల్లాహు అన్హు హజ్ యాత్రికుల సమూహానికి నాయకునిగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చే నియమించబడినారు ?**

- A. హిజ్రీ 8వ సంవత్సరం
- B. హిజ్రీ 6వ సంవత్సరం
- C. హిజ్రీ 9వ సంవత్సరం
- D.హిజ్రీ 10వ సంవత్సరం

---

**22) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం లోపలికి వెళ్ళక ముందే అబూ బకర్ రదియల్లాహు అన్హు ముందుగా తను థూర్ గుహలోనికి ఎందుకు వెళ్ళారు ?**

- A. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కావలసినంత వెలుగు గుహ లోపల ఉందో లేదో చూడటానికి
- B. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందుగా గుహలోనికి ప్రవేశించి, దానిలోని మంచి చోటు ఆక్రమించాలని
- C. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఆ గుహ సురక్షితమైనదేనా మరియు విషసర్పాలు, హాని కలిగించే జంతువులు ఏవైనా లోపల ఉన్నాయా అనేది చూడటానికి
- D. శత్రువులు వెంటబడి తరుముతున్నారని ఆయన భయపడి, గుహలో త్వరగా దూరి తలదాచుకోవాలని భావించటం వలన

---

**23) సిరియా నుండి కొనుగోలు చేసిన ఒక అంధ మహిళకు అబూ బకర్ రదియల్లాహు అన్హు స్వేచ్ఛను ప్రసాదించారు. ఆమె పేరు ఏమిటి ?**

- A. జరీనా
- B. జన్నైరా
- C. జైనబ్
- D. జెఫ్రో

---

**24) సిరాతుల్ ముస్తఖీమ్ అంటే అర్థం ఏమిటి ?**

- A. మక్కా మరియు మదీనాల మధ్య ఉన్న రహదారి
- B. తిన్నటి మార్గం
- C. ఇరుకైన మార్గం
- D. తెరచి ఉన్న మార్గం

---

**25) ఆవశ్యకమైన వైజ్ఞానిక విద్యల, కళాత్మక విద్యల మరియు సాంకేతిక విద్యలు నేర్చుకోవటమనేది ఒక ఉమ్మడి సామాజిక విధి. ఈ విధిని అరబీ భాషలో ఏమంటారు ?**

- A. ఫర్ద్ అల్ కబీర్
- B. ఫర్ద్ అల్ ఇస్లాం
- C. ఫర్ద్ అల్ కిఫాయా
- D. పై వాటిలో ఏదీ సరైన జవాబు లేదు

---

**26) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క లక్ష్యం ఏమై ఉండింది?**

- A. మక్కాలో రాజకీయ స్థావరం తిరిగి చేజిక్కించుకోవటం
- B. ఈ భూమిపై అల్లాహ్ యొక్క చట్టాన్ని స్థాపించటం
- C. ముస్లిమేతరులతో యుద్ధం చేసి, ఆ తర్వాత వారితో సంధి చేయుట
- D. సంధి ఒడంబడికలు చేసి, ఆర్థిక సమృద్ధి సాధించటానికి వాణిజ్య వ్యాపారాలను కొనసాగించటం

---

**27) ఇస్లామీయ రాజకీయ వ్యవస్థలో పరిపాలకులు మరియు ప్రభుత్వం ముందుగా అల్లాహ్ కు జవాబు ఇచ్చుకోవలసి ఉంటుంది, ఆ తరువాత ఎవరికి జవాబుదారీ ?**

- A. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు
- B. ఇస్లామీయ రాజ్యం యొక్క న్యాయశాఖకు
- C. ఇస్లామీయ రాజ్యం యొక్క న్యాయశాఖకు మరియు ఖలీఫాకు
- D. ప్రజలకు

---

**28) మొత్తం అరేబియా ద్వీపకల్పాన్ని జయించటానికి, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎంత కాలం పట్టింది?**

- A. 8 సంవత్సరాలు
- B. 9 సంవత్సరాలు
- C. 9 సంవత్సరాల & 8 నెలలు
- D. 10 సంవత్సరాలు

---

**29) ఖుర్ఆన్ ప్రకారం, సమాజంలో ఈ రెండింటిని స్థాపించటం ఇస్లామీయ ప్రభుత్వం యొక్క బాధ్యత. అవి రెండూ ఏవి ?**

- A. సౌమ్ మరియు హజ్
- B. సలాతు మరియు హజ్
- C. సలాతు మరియు జకాతు
- D. జకాతు మరియు సౌమ్

---

**30) అది లావాదేవీయే, అయితే అందులో లాభం ఉండదు – కేవలం నిలువు దోపిడీ మరియు సంపద కేంద్రీకరణ తప్ప. దీని గురించి ఖుర్ఆన్ పేర్కొన్న పదం ఏమిటి ?**

- A. జకాతు
- B. రిబా
- C. హరామ్
- D. షురా

---

**31) హజ్ యాత్ర గురించి క్రింది వాటిలో ఏది సత్యం?**

- A. తగిన శారీరక శక్తి కలిగిన స్త్రీపురుషులందరిపై అది తప్పనిసరి
- B. తగిన ఆర్థిక స్థోమత కలిగిన వారిపై మాత్రమే అది తప్పనిసరి
- C. తగిన ఆర్థిక స్థోమత కలిగిన వారిపై అది ఐచ్ఛికం – తమ ఇష్టానుసారం వారు హజ్ చేయవచ్చు లేదా చేయకపోవచ్చు
- D. పైవన్నీ సరైన జవాబులే

---

**32) క్రింది వాటిలో నుండి "ఇఖ్రా, బిస్మి రబ్బికల్లదీ ఖలఖ్" .. యొక్క సరైన భావానువాదాన్ని గుర్తించండి**

- A. దుప్పటిలో కప్పుకున్నవాడా! లే, హెచ్చరించు ....
- B. పఠించు, నీ ప్రభువు పేరుతో ఎవరైతే సృష్టించాడో ....
- C. దుప్పటిలో చుట్టబడినవాడా! రాత్రి నమాజు చేయటం కొరకు లేచి నిలబడు
- D. ఇహపరలోకాలలో అత్యుత్తమమైనది ....

---

**33) జనాజా నమాజులో పాల్గొనటమనేది ----**

- A.a వ్యక్తిగత విధి (ఫర్ద్ అల్ అయిన్)
- B.a సామాజిక ఉమ్మడి విధి (ఫర్ద్ అల్ కిఫాయా)
- C.a సామాజిక ఉమ్మడి నఫిల్ (ఐచ్ఛికం)
- D. పై వాటిలో ఏదైనా ఒకటి

---

**34) ఈదుల్ ఫిత్ర్ / ఈదుల్ అద్హా దినాలలో పాటించ వలసిన సరైన ఆచరణ ఏది ?**

- A. రెట్టింపు పుణ్యాలు సంపాదించేందుకు ఉపవాసం ఉండాలి
- B. ఇష్టమైతే ఉపవాసం పాటించవచ్చు మరియు రెట్టింపు పుణ్యాలు సంపాదించవచ్చు
- C. ఈ రెండు దినాలలో పాటించవలసిన తప్పనిసరి ఉపవాసాలు తర్వాత దినాలలో పూర్తిచేసుకోవచ్చు
- D. పైవాటిలో ఏదీ సరైన జవాబు కాదు

---

**35) మహ్రామ్ అంటే అర్థం ఏమిటి ?**

- A. వివాహం చేసుకోవటానికి నిషేధింపబడిన వారు
- B. వివాహం చేసుకోవటానికి అనుమతించబడిన వారు
- C. హజ్ సమయంలో ధరించే దుస్తులు
- D. ఇండోనేషియాకు చెందిన దుస్తుల పేరు

# జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 01 | B | 02 | C | 03 | A | 04 | C | 05 | B |
| 06 | D | 07 | A | 08 | A | 09 | B | 10 | B |
| 11 | C | 12 | D | 13 | B | 14 | A | 15 | C |
| 16 | D | 17 | D | 18 | B | 19 | B | 20 | B |
| 21 | C | 22 | C | 23 | B | 24 | B | 25 | C |
| 26 | B | 27 | D | 28 | B | 29 | C | 30 | B |
| 31 | B | 32 | B | 33 | B | 34 | D | 35 | A |